బాధిత కుటుంబాలకు పరామర్శ

అశోక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల), డిసెంబర్ 29 : చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భాస్కర్ పది రోజుల కిందట అనారోగ్యంతో మరణించాడు. అలాగే కౌకుంట్ల మండలం ఇప్రంపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యకారుడు అశోక్ ఈ నెల 21న గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆయా గ్రామాలకు చేరుకొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాము, కౌకుంట్ల మండలాధ్యక్షుడు చందుగౌడ్, మాజీ ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శివరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ, డిసెంబర్ 29 : మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో అర్బన్ మండలానికి చెందిన 35 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో శ్రమదానం..

మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ, డిసెంబర్ 29 : పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, వన్‌టౌన్ సీఐ అప్పయ్య ఆదివారం శ్రమదానం చేశారు. పాలిటెక్నిక్ కళాశాల బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. అనంతరం పట్టణంలోని 46వ వార్డు పాత బస్టాండ్ వద్ద బస్తీవాసుల నీటి కష్టాలకు నూతన బోరు వేయించి చెక్‌పెట్టినట్లు మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలి

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, డిసెంబర్ 29 : రాష్ట్రస్థాయి సీఎం కప్ కరాటే పోటీల్లో విద్యార్థులు సత్తా చాటాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. జిల్లా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తున్న విద్యార్థులకు ఎమ్మెల్యే ఆదివారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆణిముత్యాలను వెలికి తీసేందుకు, సీఎం రేవంత్‌రెడ్డి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మక్తల్ డ్రాగన్ చోటే కరాటే క్లబ్ విద్యార్థులు జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో ప్రతిభ కనబరిచి సోమవారం నుంచి జనవరి 3వ తేదీ వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లడం అభినందనీయమన్నారు. డీవైఎస్‌వో వెంకటేశ్ శెట్టి, బీ కేర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి, కరాటే క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శాలంబిన్ ఉమర్ పాల్గొన్నారు.

ఆర్పీలకు కనీస వేతనం అమలు చేయాలి

మాట్లాడుతున్న రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు రమ

నారాయణపేట, డిసెంబర్ 29 : మున్సిపాలిటీలలోని మెప్మాలో పనిచేస్తున్న ఆర్పీలకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు రమ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఓ పాఠశాలలో ఆర్పీల జిల్లా సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అనేక సర్వేలను ఆర్పీలకు అప్పజెప్పి పనిచేయించుకుంటున్నా శ్రమకు తగిన వేతనం ఇవ్వడం లేదన్నారు. ఇచ్చే రూ.6వేల వేతనం నెలనెల ఇవ్వడం లేదని, గత 7 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రజాపాలన అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్పీల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రా మిరెడ్డి, బాల్‌రాం, ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు సౌభాగ్య, కోస్గి, మక్తల్ యూనియర్ల అధ్యక్షులు రాధ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

తక్షశిల పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 29 : విద్యార్థుల హక్కులకు భంగం కలిగిస్తూ ఆదివారం సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న తక్షశిల పాఠశాల అనుమతులు రద్దు చేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తక్షశిల పాఠశాల ఎదుట ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పాఠశాలకు అనుమతులు ఒక చోట, మరో భవనంలో తరగతులు నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **KHASIM ALI S/o MOHIUDDIN ALI,** R/o 3-2-61,Veerannapet, Mahabubnagar- 509001, TG. hereby affirm that I, have changed My Name from **KHASIM ALI S/o MOHIUDDIN ALI** (Old name) to **MOHAMMED KHASIM ALI** S/o **MOHIUDDIN ALI** (New name).
NT-MBNR

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

నెలాఖరుకు సర్వే పూర్తి చేయాలి

- నారాయణ పేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

మరికల్‌లో సర్వే వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మరికల్, డిసెంబర్ 29 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నెలాఖరుకు వందశాతం పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ఆదివారం మరికల్ తోపాటు అప్పంపల్లిలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వలస వెళ్లిన వారిని పిలిపించి వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వేను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. నారాయణపేటలో 75, మక్తల్‌లో 73, కోస్గి మున్సిపాలిటీల్లో 77శాతం సర్వే చేపట్టినట్లు తెలిపారు. జిల్లా మొత్తంగా జిల్లాలో 69శాతం సర్వే పూర్తయ్యిందని వెల్లడించారు. నెలాఖరుకు మొత్తం పూర్తి చేయాలని, అవసరమైతే సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. సర్వర్ సమస్య వస్తే తెలుపాలన్నారు. కార్యక్రమంలో నారాయణ పేట జెడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి, ఎంపీడీవో కొండన్న, పంచాయతీ కార్యదర్శులు శ్యాంసుందర్‌రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా నమోదు చేయాలి..

మాగనూరు, డిసెంబర్ 29 : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తప్పులు లేకుండా పూర్తి చేయాలని ట్రైనీ కలెక్టర్ గరిమనరుల అధికారులను ఆదేశించారు. ఆదివారం మాగనూరు, కృష్ణ మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. మాగనూరులో ఎంపీడీవో రహ్మతుద్దీన్‌ను సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణ మండలం గుండెబల్లూరులో 30% మాత్రమే సర్వే కావడంపై ఎంపీడీవో విజయల క్ష్మిని ప్రశ్నించారు. వేగంగా పూర్తి చేయాలన్నారు.

కొనసాగుతున్న సర్వే..

కృష్ణ, డిసెంబర్ 29 : మండంలోని ఆయా గ్రామాల్లో అదివారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టారు. ఇంటింటికీ తిరిగి సిబ్బంది వివరాలు సేకరించారు.

నేరడుగంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ గరిమనరుల

పాలమూరుకు రేపు హైకోర్టు మాజీ న్యాయమూర్తి రాక

నారాయణపేట, డిసెంబర్ 29 : ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై అధ్యయనం కోసం ఈనెల 31న తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి రానున్నారని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున జిల్లాలోని అన్ని ఎస్సీ కుల సంఘాలకు ప్రాథినిధ్యం వహిస్తున్న కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో హాజరై విజ్ఞాపనలు రాతపూర్వకంగా అందించాలని కోరారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట, డిసెంబర్ 29 : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై ఆంజనేయులు అన్నారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద ప్రజలకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, బాల్య వివాహాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మత కలహాలు, గొడవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలకు గురైతే 1930 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు.

డీజేలు పెడితే కఠిన చర్యలు

నవాబ్‌పేట, డిసెంబర్ 29 : న్యూ ఇయర్ వేడుకల్లో డీజేలు పెట్టి శబ్ద కాలుష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై విక్రమ్ తెలిపారు. ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 31న రాత్రి సంబురాల పేరుతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దన్నారు. మద్యం సేవించి రోడ్లపైకి వచ్చి హంగామా చేస్తే జైలు శిక్షడం ఖాయమన్నారు. అలాగే ఉత్సవాల పేరుతో త్రిబుల్ రైడింగ్ చేసినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సేవలకు డాక్టరేట్ అందజేత

డాక్టరేట్ అందుకుంటున్న సత్యనారాయణ

భూత్పూర్, డిసెంబర్ 29 : పట్టణంలోని సాహితీ టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ సత్యనారాయణ హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో తెలంగాణ సారస్వత పరిషత్‌లో ఆదివారం 2024 సంవత్సరానికి గానూ డాక్టరేట్ అందుకున్నారు. విద్యారంగంలో పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నందుకు, సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి మనం ఇంటర్ నేషనల్ ఫౌండేషన్ వారు అవార్డును అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్‌తోపాటు పలువురు నాయకులు అభినందించారు.

రోడ్లు ఊడ్చి.. తలకిందులుగా తపస్సు చేసి..

మహబూబ్‌నగర్‌లో రోడ్లు ఊడ్చి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ, డిసెంబర్ 29 : జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు రోడ్లు ఊడ్చి, తలకిందులుగా తపస్సు చేసి నిరసన తెలిపారు. టీటీడీ కల్యాణమండపం ఎదుట డిమాండ్ల సాధనలో భాగంగా చేపట్టిన సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరుకున్నది. సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు వినూత్న రీతిలో నిరసనను వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాజా వైఖొద్దీన్, కోశాధికారి ఎండీ ఇక్రమ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మంజుల, హర్షకుమార్, మాధవి, వేణుగోపాల్, శంకరమ్మ పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలి..

నారాయణ పేట, డిసెంబర్ 29 : సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు కిరణ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద గత 19 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు ఆదివారం ఆయన సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులతో చర్చించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, టీయూసీఐ నర్సింహ పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ

నారాయణ పేట టౌన్, డిసెంబర్ 29 : దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎన్ పీఆర్‌డీ జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ, ప్రధాన కార్యదర్శి కాశప్ప డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన ఎన్ పీఆర్‌డీ జిల్లా సదస్సులో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల కనీస పెన్షన్ రూ.300 నుంచి రూ. 5 వేలకు పెంచాలన్నారు. అంతేకాకుండా అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఇచ్చి 200 పనిదినాలు కల్పించాలన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం ఫిబ్రవరి 10న చలో ఢిల్లీ వికలాంగుల మహాధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ పీఆర్‌డీ జిల్లా కోశాధికారి బాబు, ఉపాధ్యక్షులు కృష్ణ, రంగయ్య, సహాయ కార్యదర్శులు బాలరాజు, పెంటయ్య, నాయకులు రాములు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

డైనేజీ పనులు నాణ్యతగా చేపట్టాలి

డైనేజీ పనులను ప్రారంభిస్తున్న వైస్‌పర్సన్ పుష్పలత

జడ్చర్ల, డిసెంబర్ 29 : జడ్చర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డులోని సంజీవయ్యనగర్ కాలనీలో ఆదివారం డైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ వైస్‌పర్సన్ పుష్పలత ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.4లక్షలతో పనులను చేపట్టారు. పనులను నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమాశంకర్‌గౌడ్, జ్యోతికృష్ణారెడ్డి, సతీష్, మాజీ వార్డు సభ్యులు వెంటస్వా విజౌడ్, నర్సింహులు, ఇప్తెకారొద్దీన్, పర్మటయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

మిడ్జిల్, డిసెంబర్ 29 : యువతి అదృశ్య వైఖ ఘటన మిడ్జిల్ మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు కథనం ప్రకారం.. మసిగుండ్లపల్లికి చెందిన పూజ(18) శనివారం రాత్రి ఇంటి నుంచి చెప్పకుండా వెళ్లి పోయింది. తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించ లేదు. దీంతో మిడ్జిల్ పోలీస్‌స్టేషన్‌లో యువతి తండ్రి ఈశ్వరయ్య ఆదివారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

దోనూర్‌లో తల్లీ బిడ్డా..

మిడ్జిల్, డిసెంబర్ 29 : మండలంలోని దోనూర్‌కు చెందిన పద్మ తన మూడేండ్ల పాపను తీసుకొని ఇంట్లో నుంచి వెళ్లి పోయింది. ఏడాడైనా ఆచూకీ లభించక పోవడంతో పద్మ భర్త రవి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

హోరాహోరీగా రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీ

తలపడుతున్న నారాయణపేట – రంగారెడ్డి జట్లు

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 29 : స్టేడియం మైదానంలోని ఇండోర్‌లో రాష్ట్ర స్థాయి సీఎం కప్ కబడ్డీ టోర్నీ నాకౌట్ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి. 33 జిల్లాల నుంచి బాల బాలికలు పాల్గొనగా, ఆదివారం ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్, డీవైఎస్‌వో శ్రీనివాస్, పశువైద్యశాఖ అధికారి మధుసూదన్ గౌడ్, డీఎంహెచ్‌వో కృష్ణ, క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు.

నాకౌట్ మ్యాచ్ ఫలితాలు..

బాలికల విభాగంలో నల్లగొండ 54–15 పాయింట్స్ తేడాతో కరింనగర్ జట్టుపై, హైదరాబాద్ 32–18 తేడాతో వనపర్తి జట్టుపై, రంగారెడ్డి 75–16 తేడాతో నారాయణపేట జట్టుపై, గద్వాల 39–20 తేడాతో మేడ్చల్ జట్టుపై విజయం సాధించారు. బాలుర విభాగంలో రంగారెడ్డి ములుగుపై, సిద్దిపేట ఆసిఫాబాద్‌పై, హన్మకొండ కరీంనగర్‌పై, నల్లగొండ కామారెడ్డిపై, కొత్తగూడం మేడ్చల్‌పై, నారాయణపేట హైదరాబాద్ జట్టుపై, వనపర్తి మేడ్చల్ జట్టుపై, గద్వాల్ నాగర్‌కర్నూల్ జట్టుపై విజయం సాధించాయి.

క్వార్టర్‌ఫైనల్‌కు చేరిన జట్లు..

బాలుర విభాగంలో నల్లగొండ, రంగారెడ్డి, నారాయణపేట్, వనపర్తి, బాలికల విభాగంలో నల్ల గొండ, హైదరాబాద్, రంగారెడ్డి, గద్వాల జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరాయి.

అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నారాయణపేట టౌన్, డిసెంబర్ 29 : మహారాష్ట్రలోని పుణెలో ఆదివారం అంతర్జాతీయ అబాకస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నారాయణపేటకు చెందిన రీతూ శర్మ వైకుంఠ్ కోచింగ్ సెంటర్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ప్రతిభ చాటి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. కేటగిరీ సి–4లో చరణ్ మొదటి స్థానం, వైష్ణవి ద్వితీయ స్థానంలో నిలిచారు. రన్నర్ షిప్ కృషిక, క్యాటగిరీ సీ–1లో సాయికృష్ణ ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతులు పొందారు. పోటీల్లో మొత్తం 24 దేశాలకు చెందిన 2,300 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కోచింగ్ సెంటర్ నిర్వాహకురాలు రీతూ శర్మ తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

నారాయణపేట టౌన్, డిసెంబర్ 29 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి అన్నారు. సీఎం కప్ టోర్నమెంట్‌లో జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన 240 మంది క్రీడాకారులకు ఆదివారం పట్టణంలో సీవీఆర్ బంగ్లాలో స్పోర్ట్స్ డెస్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, కౌన్సిలర్ సలీం తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మరికల్, డిసెంబర్ 29 : ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ దామోదర్‌రెడ్డి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని వెంకటసాయి ఓపెన్ స్కూల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయాన మట్లాడుతూ ప్రతి వారం నిర్వహిలచే తరగతులకు విద్యార్థులు ఖచ్చితంగా హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ శివయ్య, నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసులు, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించడంతోనే టీటీడీ స్పందన

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 29 : టీటీడీలో తెలంగాణ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సిఫారస్‌లను టీటీడీ అనుమతించడం లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించడం వల్లే బోర్డు కమిటీ దిగొచ్చిందని బీఆర్ఎస్ నేత ఆంజనేయులు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ ప్రజాప్రతినిధులు సిఫారసు లేఖలను గౌరవించే సాంప్రదాయం ఉండేదని, ప్రభుత్వం మారడంతో తెలంగాణ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల లేఖలు తిరస్కరణకు గురవుతున్నాయన్న విషయాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నిలదీయడం వల్లే టీటీడీ వారానికి రెండు సార్లు సిఫారస్ లేఖలను అనుమతిస్తామని ప్రకటనలు వెలువరించడం అభినందనీయమన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కేటాయించినట్లు తిరుమల కొండపై కాటేజ్ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్రం కూడా ఎకరా స్థలం ఇవ్వాలని మాజీ మంత్రి కోరిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

రెండు విడుతల రైతు భరోసా ఇవ్వాలి

ధన్వాడ, డిసెంబర్ 29 : రైతులకు ప్రభుత్వం రైతు భరోసా రెండు విడుతలు చెల్లించాలని బీఆర్ఎస మండల ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం డ్రోన్ సర్వే పేరుతో రైతులకు ఒకే విడత రైతు భరోసా ఇస్తే సహించేది లేదని, వానకాలం పంటకు కూడా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

ఆర్ఎన్ఆర్ ధాన్యం @ రూ.2668

నవాబ్‌పేట, డిసెంబర్ 29 : నవాబ్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో ఆదివారం ఆర్ఎన్ఆర్ సన్నరకం ధాన్యానికి గరిష్టంగా క్వింటాకు రూ.2668 ధర లభించినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఒక్క రోజే మార్కెట్‌కు 5,343 బస్తాల ధాన్యం వచ్చినట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి కనిష్టంగా రూ.2,658, హంస దొడ్డురకం ధాన్యానికి గరిష్టంగా రూ.2,244, కనిష్టంగా రూ.2,240, మొక్క జొన్నకు క్వింటాకు గరిష్టంగా రూ.2,384 ధర పలికినట్లు తెలిపారు.

ఉపాధ్యాయుడిపై దాడి సరికాదు

మహ బూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 29 : రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న దళిత హెచ్ఎం రాములుపై దాడిని సీఐటీయూ నాయకులు ఖండించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఎం రాములు తప్పులేక పోయినా విద్యార్థి మాటలను పరిగణలోకి తీసుకొని మతోన్మాదులు భక్తి ముసుగులో వచ్చి దాడి చేయడం అమానుష చర్య అన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కురుమూర్తి, రాజ్‌కుమార్, సయ్యద్‌గౌస్, జాహంగీర్ పాల్గొన్నారు.

జడ్చర్ల బస్టాండ్‌లో రూ.70వేల నగదు చోరీ

జడ్చర్ల, డిసెంబర్ 29 : జడ్చర్ల కొత్తబస్టాండ్‌లో ఆదివారం మధ్యాహ్నం రూ.70వేల నగదు చోరీకి గురైనట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం మాచర్లకు చెందిన మోటార్ వైండింగ్ మెకానిక్ సుదర్శన్ ఈనెల 28వ తేదీన సొంతపనిపై హైదరాబాద్ వెళ్లాడని తెలిపారు. తిరిగి 29వ తేదీన తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 12:45గంటలకు హైదరాబాద్‌లో కర్నూల్ వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కాడు. జడ్చర్ల బస్టాండ్‌లో బస్సు మధ్యాహ్నం 2:45గంటలకు ఆగడంతో బస్సుదిగి తన బ్యాగును బస్సు సీటుపై పెట్టి భోజనానికి వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి బ్యాగు కనిపించలేదని, అందులో రూ.75వేలు నగదు ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు.

బోనమ్మ అలయంలో చోరీ

మద్దూర్(కొత్తపల్లి), డిసెంబర్ 29 : కొత్తపల్లి మండల కేంద్రంలోని బోనమ్మ అలయంలో శనివారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలో గుర